బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యేల పరామర్శ

కొల్లాపూర్ : చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం

కొల్లాపూర్, జూన్ 29 : కొల్లాపూర్ మండలంలోని పలువురు అనారోగ్యాలతో బాధపడుతూ హైదరాబాద్‌లో వివిధ దవాఖానల్లో చికిత్స పొందుతున్న వారిని శనివారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. ములచింతలపల్లి గ్రామానికి చెందిన చౌడయ్య అనారోగ్యంతో అపోలో దవాఖానలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వెళ్లి బాధితుడిని పరామర్శించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆ యన వెంట నాయకులు ఉన్నారు.

బిజినేపల్లి : వినయ్‌రావును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జూన్ 29 : మండలంలోని గుడ్లనర్వ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ యువ నాయకుడు వినయ్‌రావు డెంగీతో హైదరాబాద్‌లోని మలక్‌పేట దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి శనివారం దవాఖానకు వెళ్లి అతడిని పరామర్శించారు. వినయ్ ఆరోగ్య పరిస్థితిని అక్కడున్న డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

పశువుల సంత @రూ.87.37లక్షలు

వేలాన్ని నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

కల్వకుర్తి, జూన్ 29 : కల్వకుర్తి మున్సిపాలిటీలో ప్రతి ఆదివారం నిర్వహించే పశువుల సంతకు శనివారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన వేలం నిర్వహించారు. 2024 జూలై నుంచి 2025 మార్చి వరకు 9 నెలల కోసం నిర్వహించిన పశువుల సంత, తైబజార్‌కు వేలంలో నాలుగు డీడీలకు సంబంధించిన గుత్తేదారులు పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ అమలుల్లో ఉన్న నేపథ్యంలో మూడు నెలలు(ఏప్రిల్, మే, జూన్) 5 శాతం పెంచిన వ్యయంతో 2023-2024 సంవత్సరానికి సంబంధించిన గుత్తేదారులు పశువుల సంత, తైబజార్ నిర్వహించారు. ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో 9నెలల కాలానికి పశువుల సంత, తైబజార్‌కు వేలం నిర్వహించగా, పశువుల సంతను జితేందర్ అనే గుత్తేదారు 87.37లక్షలకు దక్కించుకున్నారు. తైబజార్‌ను శ్రీనివాస్ గౌడ్ రూ.15.56లక్షలకు దక్కించుకున్నారు. నిబంధనల మేరకు పశువుల సంత, తైబజార్‌లను నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం గుత్తేదారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షాహెద్, కమిషనర్ అశ్రిత్‌కుమార్, మేనేజర్ రాజకుమారి, మున్సిపల్ సిబ్బంది, గుత్తేదారులు భాస్కర్‌రెడ్డి, షాకీర్, రవిగౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించాలి

శిక్షణలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ ముడావత్ మంత్రియానాయక్

అచ్చంపేటరూరల్, జూన్ 29 : చిన్నారులకు అంగన్‌వాడీ టీచర్లు ప్రీ స్కూల్ ద్వారా విద్యా బుద్ధులు నేర్పించాలని జెడ్పీటీసీ ముడావత్ మంత్రియానాయక్ సూచించారు. మండలంలోని ఐనోల్ రైతు వేదికలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. అంగన్‌వాడీ టీచర్లకు కరికులం రివేంజ్‌లో భాగంగా మూడోబ్యాచ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు సీడీపీవో దమయంతి తెలిపారు. కార్యక్రమంలో ఏసీడీపీవో కమల, సూపర్‌వైజర్లు రాజేంద్ర, సునీత, పద్మ, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ ప్రదీప్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT:MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 22 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD)PVT, LTD, Narayanpet Branch, Represented by itsLegal Officer Sri.M.Srinaiah. ... DISPUTANT
AND
Sadula Nagaraju & Others
... OPPONENTS No: 1 to 4
NOTICE
1. S.Nagaraju, S/o: S.Yaswanth, Age: 37Years, Occ: Mandal Agriculture Extension Officer at Dubbak, Emp ID: 1834156, R/o: H.No: 11-2-73/2, Bharathnagar, Siddipet Dist. Ph: 7288894337.
2. J.Ajay Kumar, S/o: Subbarayudu, Age: 50 Years, Occ: Record Asst at Govt Degree College For Women Gadwal, Emp ID: 1756495, R/o: H.No: 1-7-26/B, Bapu Nagar, Narayanpet Dist. Ph: 7286840357.
3. M.Ravinder, S/o: M.Bhanya, Age: 37Years, Occ: Agriculture Extension Officer at Grade-II at Narayanpet, Emp ID: 2249356, R/o: H.No: Devadhakunta Thanda, Uppununthala, Nagarkurnool Dist. Ph: 9963634649
4. B.Ramesh, S/o: B.Yadaiah, Age: 26Years, Occ: Agriculture Extension Officer at Narayanpet, Emp ID: 2249760, R/o: H.No: 61, Venkataramana Colony, Keshampet, Mahabubnagar Dist. Ph: 9705302545
.... OPPONENTS No: 1 to 4
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on 20-07-2024 for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a. m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
// BY ORDER OF THE SUB- REGISTRAR OF CHITS //
Date: 25-06-2024
Counsel for Disputant
Sd/- MOHAMMED.AVEZ
Advocate
H.No: 1-6-61/F, Palsab Gutta, MAHABUBNAGAR (Cell: 9848234978)

సరుకులు పంపిణీ

కోడేరు, జూన్ 29 : గామా ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కోడేరు, ఖానాపూర్ గ్రామాల్లో శనివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు గామా ఫౌండేషన్ ఎంసీవో చంద్రయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు కలిగి గామా ఫౌండేషన్‌లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ ప్రతి నెల రూ.532లకు సరిపడా సరుకులతోపాటు జీవన వృత్తి కింద రూ.1000 ఆర్థిక సాయం అంద చేస్తామన్నారు. కోడేరు, ఖానాపూర్ గ్రామాల్లో పది మందికి సరుకులను అందచేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దేవమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
WANTED
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All
To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W) Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాయిచంద్‌కు ఘన నివాళి

వెల్దండలో సాయిచంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వెల్దండ/ఊర్కొండ, జూన్ 29 : తెలంగాణ ఉద్యమాన్ని తన స్వరంతో గలమెత్తిన కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ దివంగత సాయిచంద్ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని బీఆర్‌ఎస్ నేత, మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి అన్నారు. శనివారం వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సాయిచంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఊర్కొండ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో 167 జాతీయ రహదారిపై రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సాయిచంద్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, ఎంపీటీసీ వెంకటయ్య, మధుసూదన్‌రెడ్డి, నిరంజన్, నర్సింహ, కొండల్‌యాదవ్, శ్రీను, శేఖర్, ప్రభాకర్, ప్రవీణ్, శివలాల్, జంగయ్య, మండలాధ్యక్షుడు వీరారెడ్డి, నాయకులు గిరినాయక్, జంగయ్య, కృష్ణగౌడ్, మ్యాకల శ్రీనివాస్, గోపాల్ గుప్తా పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, జూన్ 29: బీఆర్‌ఎస్ నేత, గాయకుడు సాయిచంద్ ప్రథమ వర్ధంతిని మండలంలోని కోనాపూర్‌లో శనివారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మండల కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, భాస్కర్, మల్లేశ్, నవీన్, మున్నా, వెంకటేశ్ పాల్గొన్నారు.

నేడు సింగిల్ విండో సర్వసభ్య సమావేశం

వెల్దండ, జూన్ 29 : మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో ఆదివారం సింగిల్‌విండో మహా జనసభ (మండల సర్వసభ్య సమావేశం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్దండ సింగిల్ చైర్మన్ భాస్కర్‌రావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయే ఈ కార్యక్రమానికి మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రైతు భరోసా విధి విధానాలపై రైతుల అభిప్రాయాలు సేకరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సీఈవో శ్రీను, డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

చారకొండలో..

చారకొండ, జూన్ 29: ప్రాథమిక సహకార సంఘం చారకొండ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహిస్తున్న సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్, సీఈవో వెంకటయ్య శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి సింగిల్ విండో డైరెక్టర్లు, వ్యవసాయాధికారులు తప్పకుండా హాజరుకావాలని అన్నారు. సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, జూన్ 29 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అత్యవసర సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఎల్లయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు అచ్చంపేట పట్టణంలోని సంఘం కార్యాలయం ఆవరణలో రాజిరెడ్డి అధ్యక్షతన అత్యవసర సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరవుతున్నట్లు తెలిపారు. రైతుల సలహాలు, సూచనలు స్వీకరించేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సింగిల్ విండో డెరెక్టర్లు, రైతులు హాజరుకావాలని ఆయన కోరారు.

తాడూరులో మహాజన సభ

తాడూరు, జూన్ 29 : మండల కేంద్రంలో రైతుభరోసా పథకంపై సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ప్రత్యేక మహాజన సభ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి రఘునాథరావు మాట్లాడుతూ వివిధ గ్రామాల రైతుల నుంచి రైతుభరోసా పథకంపై వారి సలహాలు, సూచనలను స్వీకరించామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇందిరమ్మ, ఏవో సాయిరమేశ్, ఏఈవోలు, విండో డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

కందనూలు వైభవంపై కవితలకు ఆహ్వానం

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 29 : జిల్లా సాంఘిక, సామాజిక, చారిత్రక వైభవంపై కవితలను ఆహ్వానిస్తున్నామని నెలపొడుపు సాహిత్య, సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి వహీద్‌ఖాన్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన కవులు, కవయిత్రులు తమ కవితలు, పాటలు, పద్యాలను 40 లైన్లకు మించకుండా రాయాలన్నారు. ఈ కవితలను నెలపొడుపు సాహిత్య, సాంస్కృతిక వేదిక తరపున ఒక సంకలనంగా ప్రచురిస్తున్నామన్నారు. రచనలను జూలై 15లోగా 9492765358 వాట్సాప్ నెంబర్‌కు పంపాలని కోరారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

బల్మూరు,జూన్ 29: మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని సీబీఎం ట్రస్ట్ చైర్మన్ అచ్చంపేట ఎమ్మెల్యే సతీమణి అనురాధ అన్నారు. శనివారం మండలంలోని కొండనాగులలో 90రోజుల నుంచి మహిళలకు మాతృభూమి సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా ఎంబ్రాయిడింగ్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆమె ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, సంస్థ నిర్వాహకులు రమాకాంత్, మంజుల, పార్వతమ్మ, నాయకులు మశన్న, అశోక్, మహిమూద్, నారాయణగౌడ్, మల్లేశ్, జహంగీర్, శంకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

తిమ్మాజిపేటలో మోస్తరు వర్షం

తిమ్మాజిపేట, జూన్ 29 : మండలంలో శనివారం సాయంత్రం మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో వర్షం కురవడంతో రైతులకు కాస్త ఉరట లభించింది. 15 రోజులుగా వర్షాలు లేక ఆవేదన చెందుతున్న అన్నదాతలకు ఈ వర్షం ఊపిరి పోసింది. చాలా గ్రామాల్లో పత్తి, మొక్కజొన్న, జొన్న మొలకలు వాడుతున్న క్రమంలో వర్షం కురవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

శనైశ్చరుడికి ప్రత్యేక పూజలు

బిజినేపల్లి, జూన్ 29 : మండలంలోని నందివడ్డెమాన్ గ్రామం లో కొలువైన శనైశ్చరుడికి భక్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశా రు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా నుంచి భక్తులు ఆలయానికి చేరుకొని తెల్లవారుజామునే స్వామికి నువ్వుల నూనె, నువ్వులు, జిల్లేడుపూలతో పూజలు నిర్వహించారు. సమీపంలోని నందీశ్వరాలయంలో శివలింగాలనికి రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, అర్చనలు చేశారు. కార్యక్రమంలో అర్చకుడు విశ్వనాథశాస్త్రి, చైర్మన్ గోపాల్‌రావు, శాంతకుమార్, వీరశేఖర్, పుల్లయ్య, ప్రభాకర్, భక్తులు పాల్గొన్నారు.

మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఎంపీపీ, సభ్యులకు సన్మానిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

వంగూరు, జూన్ 29: సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ భీమమ్మ అధ్యక్షత జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ, జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్ ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ వంగూరు మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలను రూ.30కోట్లతో నూతనంగా నిర్మిస్తామన్నారు. మరో రూ.80కోట్ల వ్యయంతో మండలంలో రోడ్లను అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవీకాలం జూలై 3న ముగయనున్న నేపథ్యంలో జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డితో పాటు ఎంపీపీ భీమమ్మ, జెడ్పీ కోఆప్షన్ హమీద్, వైస్ ఎంపీపీ సంధ్య, ఎంపీటీసీలను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, తాసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో విజయ భాస్కర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బల్మూరులో..

బల్మూరు,జూన్ 29: రైతులను రాజులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మండలంలోని అం బగిరిలో నూతన జీపీ భవనాన్ని శనివారం ఆయన భూమిపూజ చేశారు. అనంతరం కొండనాగుల సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ నర్సయ్య, ఎం పీపీ అరుణ అధ్యక్షతన నిర్వహించిన రైతుల మహాజన సభలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, రుణమాఫీపై రైతులు, ప్రజల నుంచి ప్రజాభిసేకరణ చేశారు. అక్కడ ఉన్న రైతులు వ్యవసాయం చేసే రైతులను గుర్తించి వారికి మాత్రమే ప్రభుత్వం నుంచి సాయం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఈవో రాజవర్ధన్‌రెడ్డి, ఏఈ శ్రీనివాసులు, ఎంపీడీవో భాస్కర్, ఏవో మహేశ్, నాయకులు వెంకట్‌రెడ్డి, రాంప్రసాద్‌గౌడ్, తిరుపతిరావు, సుధాకర్‌గౌడ్, శ్రీపతిరావు, తిరుపతయ్య, నర్సింగ్‌రావు, చుక్కరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, పాపయ్య, శ్రావణ్, శ్రీనివాసులు, రమేశ్, మశన్న, విష్ణు, విండోసభ్యులు, రైతులు ఉన్నారు.

పప్పుదినుసులతో మంచి లాభాలు

- ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి
- పాలెం పరిశోధనా కేంద్రంలో శాస్త్రవేత్తల చర్చా గోష్టి

రైతులకు కంది విత్తనాలు అందజేస్తున్న శాస్త్రవేత్తలు

బిజినేపల్లి, జూన్ 29 : ప్రతి రైతు తప్పనిసరిగా కంది పంటను సాగు చేయాలని, పప్పు దినుసు పంటలతో మంచి లాభాలు వస్తాయని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పాలెం వ్యవసాయ పరిశోధనా కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం నేషనల్ కోఆపరేటివ్, కన్స్యూమర్ ఫెడరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కందిపంట సాగుపై రైతులు, శాస్త్రవేత్తలకు చర్చా గోష్టి నిర్వహించారు. దేశంలోనే అత్యధికంగా రైతులున్న ఈ ప్రాంతంలోనే కందిపప్పును దిగుమతి చేసుకుంటున్నామని.. రైతులు విస్తారంగా కంది పంటను సాగు చేసి ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలన్నారు. పప్పు దినుసులు తినడం వల్ల మంచి పోషకాలు లభిస్తాయన్నారు. ఉచితంగా అందజేసిన కంది విత్తనాలతో పంటలు సాగు చేసి పంట విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు. భూమిని కాపాడుకుంటేనే రైతుకు మనుగడ ఉంటుందని, అంతర పంటలను తప్పనిసరిగా సాగు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీఆర్ మల్లారెడ్డి, కేవీకే కోఆర్డినేటర్ భరత్ భూషణ్‌రావు, వాణిశ్రీ, పూర్ణచందర్‌రెడ్డి, రవిచంద్ర సురేశ్, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం : ఎస్సై రాజశేఖర్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాజశేఖర్

చారకొండ, జూన్ 29 : సైబర్ నేరాలపై విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన అవసరమని ఎస్సై రాజశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కేజీబీవీలో విద్యార్థులకు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సైబర్ క్రైంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా వ్యక్తిగత వివరాలు, ఓటీపీ, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా నెంబర్లు అడిగితే చెప్పొద్దన్నారు. తమ తల్లిదండ్రులకు సైబర్ క్రైం గురించి తెలియజేయాలని చెప్పారు. రోడ్డుపై అకతాయిలు ఎవ్వరైనా వేధింపులకు పాల్పడితే 1930 డాయిల్ చేయాలని సూచించారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉం డి ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వో మంజుల, హెడ్‌కానిస్టేబుల్ శ్రీశైలం, సైబర్ క్రైం వారియర్ ఆంజనేయులు, పీసీలు అరుణాచలం, జంగయ్య పాల్గొన్నారు.

'అంతయ్య ఆశయాలు, లక్ష్యాలను కొనసాగిద్దాం'

అచ్చంపేటరూరల్, జూన్ 29 : సింగారం అంతయ్య ఆశయాలు, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లి వాటిని కొనసాగిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యానాయక్ పిలుపునిచ్చారు.మండలంలోని సింగారం గ్రామంలో కామ్రేడ్ అంతయ్య వర్ధంతిని శనివారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి తల్లి ఎల్లమ్మ, తనయుడు విజయ్‌కుమార్, తమ్ముడు బుచ్చయ్య, మరదలు పార్వతమ్మ, మేనల్లుడు శేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులు పూలతో నివాళులర్పించారు. మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా కార్యదర్శి మల్లేశ్ అధ్యక్షత వహించారు. అంతకుముందు గ్రామంలో బస్టాండ్ కూడలి నుంచి అంతయ్య చిత్రపటంతో స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సైదులు, మాజీ సర్పంచులు బాలింగయ్య, చంద్రూనాయక్, శాఖ కార్యదర్శి బక్కయ్య, నాయకులు చిన్నఅంజనయ్య, చిన్నయ్య, పెద్దఅంతయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, బుచ్చమ్మ, అంజలి, జ్యోతి, శివమ్మ, రాధ, రేవతమ్మ, కృష్ణమ్మ, సీపీఎం నాయకులు వెంకటయ్య, లింగమయ్య, వీరయ్య ఉన్నారు.

నాగర్‌కర్నూల్‌లో..

నాగర్‌కర్నూల్, జూన్ 29 : ప్రజల కోసం పనిచేసిన అంతయ్య ఆశయ సాధనకోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. శనివారం వర్ధంతి సందర్భంగా సీపీఎం జిల్లా కార్యాలయంలో అంతయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చంపేట ప్రాంతంలో బడుగు, బలహీన వర్గాల కోసం అంతయ్య నిరంతరం కృషి చేశాడని, పోడుభూముల సమస్యలపై అలుపెరుగని ఉద్యమం చేశాడని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, మండల కార్యదర్శి అశోక్, నాయకులు రామయ్య, సత్యనారాయణ, నర్సింహ, శ్రీనివాస్, శివరాం, సురేశ్, మనోహరాచారి పాల్గొన్నారు.

సేవారంగంలో డాక్టరేట్ పొందిన నల్లమల వాసులు

డాక్టరేట్ అందుకున్న కొత్తచిన్న జంగిరెడ్డి

అచ్చంపేట రూరల్, జూన్ 29 : తాము ఎంచుకున్న రంగంలో రాణిస్తూ పేదవారికి సహాయ సహకారాలు అందజేసే ఇద్దరు నల్లమల వాసులకు తమిళనాడుకు చెందిన ఏషియన్ ఇంటర్నెషనల్ కల్చరల్ రీసెర్ఛ్ యూనివర్సిటీ వారు శనివారం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసి సన్మానించారు. ఉప్పునుంతల మండల కేంద్రానికి చెందిన కొత్త చిన్న జంగిరెడ్డి, బల్మూరు మండలం పొలిశెట్టిపల్లికి చెందిన ఆకారపు పరమేశ్‌కు తమిళనాడులో అవార్డులను ప్రదానం చేశారు. ఉప్పునుంతల మండల కేంద్రంలోని యశోధ ఫంక్షన్ హాల్ యజమాని చిన్న జంగిరెడ్డి గ్రామంలో ఆర్థిక సహాయ సహకారాలను అందించడంతో పాటు ఎటువంటి శుభ, అశుభకార్యక్రమాలు జరిగినా ముందుండి సేవాభావంతో ఆర్థికంగా ఆదుకుంటాడు అనే పేరుంది. ఇటీవల రాష్ట్ర స్థాయిలో సేవారంగంలో అవార్డును అందుకున్నారు. గౌరవ డా క్టరేట్‌గా అందుకోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగులకు ఉద్యోగ విరమణ తప్పనిసరి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

చీర్ల శ్రీనివాసులు దంపతులను సన్మానిస్తున్న చిన్నారెడ్డి

నాగర్‌కర్నూల్, జూన్ 29: ప్రతి ఉద్యోగికీ ఉద్యోగ విరమణ తప్పదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీణివాసులు పదవీ విరమణ సందర్భంగా కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి చిన్నారెడ్డి శ్రీనివాసులును సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 ఏండ్ల పాటు రెవెన్యూశాఖలో డిప్యూటీ తహసీల్దార్ నుంచి అదనపు కలెక్టర్ వరకు ప్రజల్లో మమేకమై అంకితభావంతో పనిచేశారని గుర్తు చేశారు. అనంతరం అన్ని శాఖల అధికారులు శ్రీనివాసులు దంపతులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

25 వేలతో మెగా డీఎస్సీ నిర్వహించాలి

కల్వకుర్తి, జూన్ 29 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుచేటని బీఆర్‌ఎస్వీ కల్వకుర్తి మండల అధ్యక్షుడు దారమోని గణేశ్ ఎద్దేవా చేశాడు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నియామకాలన్ని కేసీఆర్ ప్రభుత్వ పాలనలోనే నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షల ప్రక్రియ చేపట్టిందని చెప్పారు. ఇందులో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడం తప్పా కొత్తగా చేసిందేమిలేదని అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలన్నారు. 25వేల పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించి ఖాళీలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ వన్ పరీక్షలో 1:10 చొప్పున అభ్యర్థులను ఎంపిక చేసి తదుపరి పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సొంత భవనం ఏర్పాటు చేయాలి

ఆర్డీవో నాగరాజుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొల్లాపూర్, జూన్ 29 : కొల్లాపూర్ పట్టణంలోని ఎస్టీ మేనేజ్మెంట్ హాస్టల్‌కు సొంత భవనం ఏర్పాటు చేయాలని బీఆర్‌ఎస్వీ, గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేస్తూ శనివారం కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్వీ జిల్లా నాయకుడు శేఖర్, గిరిజన సంఘం పట్టణాధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ ఎస్టీ మేనేజ్మెట్ హాస్టల్‌లో 80 మంది విద్యార్థులు ఉంటున్నారని, మూడు సంవత్సరాలుగా అద్దెభవనానికి కిరాయి చెల్లంకపోవడంతో ఖాళీ చేయాలని బిల్డింగ్ యాజమానులు ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం ఎస్టీ మేనేజ్మెంట్ హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. అద్దె కిరాయి చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, కార్తీక్, సాయి కుమార్, శివ కుమార్ నాయక్ ఉన్నారు.

సింగరేణి వేలాన్ని నిలిపివేయాలి

కల్వకుర్తి రూరల్, జూన్ 29 : తెలంగాణలోని సింగరేణి బొగ్గు గనుల వేలాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని కల్వకుర్తి సీపీఎం నాయకులు తాసీల్దార్ ఇబ్రహీంకు శనివారం వినతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి బొగ్గు గనులకు సంబంధించిన వేలంలో ఎస్‌సీసీఎల్ ప్రైవేట్ కంపెనీలతోపాటు పోటీగా వేలం పాడడం చాలా దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఒత్తిడి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను పేర్కొంటూ తాసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు ఏపీ మల్లయ్య, ఆంజనేయులు, శ్రీనివాసులు, యాదయ్య, లక్ష్మీకుమార్, యాదయ్య, బంగారయ్య ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

అచ్చంపేటటౌన్, జూన్ 29 : పట్టణంలోని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ నాయకులు మున్సిపల్ కార్మికులతో కలిసి మేనేజర్ వనితకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేశ్ మాట్లాడారు. 2022ఏడాదిలో పెంచిన ఏరియర్స్ రూ.7వేలు ఇవ్వాలని చాలాసార్లు గతంలో ఉన్న మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకపోయిందన్నారు. అలాగే 2024 ఏప్రిల్ నెల జీతం అధికారుల నిర్లక్ష్యం వలన ఒక్కొక్కరికీ రూ.4వేల వరకు జీతాలు రావాల్సి ఉన్నా సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. మున్సిపాలిటీలో 15 ఏండ్లుగా పనిచేసిన నడింపల్లి వెంకటయ్య, అదేవిధంగా కొంతమంది వర్కర్లను అక్రమంగా తొలగించారని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు లక్ష్మణ్, వెంకటయ్య, భాస్కర్, పాండు, మహిళలు కృష్ణమ్మ, శాంతమ్మ, జ్యోతి, ఎల్లమ్మ పాల్గొన్నారు.

విజయవంతమైన వైద్య శిబిరం

కల్వకుర్తి, జూన్ 29 : పేద ప్రజలకు చేయూత నందించడంలో వైద్యులు ముందంజలో ఉండాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పిలుపునిచ్చారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని డాక్టర్ దామోదర్‌రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రారంభించారు. శిబిరంలో 110 మంది మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వైద్యులు పేదలకు సేవలందిస్తూ తమ దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు వెంకటేశ్, సైదులుగౌడ్, డాక్టర్లు రమ్యాసౌజన్యా, శరత్‌చంద్ర, రంజిత్, శరత్, మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా

అచ్చంపేటటౌన్, జూన్ 29 : అచ్చంపేట పట్టణంలోని మైనార్టీ సోషల్ వెల్ఫేర్ పాఠశాలను మైనార్టీ నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు మహబూబ్ అలీ మాట్లాడుతూ పాఠశాలలో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఖాదర్, గౌస్ భాషా, చోటు, ఎస్‌కే సాధిక్, సోహెల్ షరీఫ్, ప్రిన్సిపాల్ షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.